# సంగ్రహణాత్మక మూల్యాంకనం -1 (2023-24)

## (ప్రథమ భాష-తెలుగు)

తరగతి: 10వ) సమయం: 3గం15ని". గరిష్ట మార్కులు: 100

సూచనలు:

1. ప్రశ్నా పత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్నా పత్రం చదువుకోవడానికి 15 నిమిషాలు జవాబులు రాయడానికి మూడు గంటల సమయం ఉంటుంది.
3. ప్రశ్నలన్నింటికి సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలను స్పష్టంగా, గుండ్రంగా రాయాలి

---

## విభాగము -1

### I.అవగాహన -ప్రతిస్పందన. 32మార్కులు.

**1.**ఈ క్రింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులురాయండి.**4×2=8.**

పొదలి యొండొండ దివియును భువియు దిశలు
బొదివికొనియుండు చీఁకటిప్రోవు వలన
మిక్కుటంబుగఁ గ్రాటుక గ్రుక్కినట్టి
కరవటంబన జగదండఖండ మమరె.

ఉ) చీకటి కారణంగా ఏవేవి కలిసిపోయాయి?
ఊ) చీకటిని కవి దేనితో పోల్చాడు?
ఋ) మిక్కుటము అనగా అర్థం ఏమిటి
ౠ) పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

(లేదా)

ఒడలు వడసిన తమతండ్రి వడువు దోప
రయమునకుఁ గూటకోటులన్నియుఁ జలింపఁ
బెరిఁగి గిరి గాడ్పుకొడు కెక్కి తిరిగి తిరిగి
యొక్క చో నిల్చి దక్షిణదిక్కుఁ జూచి.

అ) హనుమంతుడు ఎవరివలే కనిపిస్తున్నాడు?
ఆ) హనుమంతుని వేగానికి ఏవి కంపించాయి ?
ఇ) పై పద్యంలోని అలంకారం ఏమిటి?
ఈ) గిరి అను పదానికి నానార్థాలు ఏమిటి?

**2.** పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

చంపకవతి యను పట్టణము గలదు. అందు సన్న్యాసులు పెక్కండ్రు వాసము చేయుచుండుదురు. అందుఁ జూడాకర్ణుందను పరివ్రాజకుడు గలఁడు. అతండు తాను భోజనము చేసి మిగిలిన వంటకము భిక్షాపాత్రలోఁ బెట్టి చిలుక కొయ్య మీద నుంచి నిద్రపోవును. నేను సద్దుచేయక దానిమీఁదికెగిరి ప్రతిదిన మావంటకము భక్షించి పోవుచుందును ఒకనాడు చూడాకర్ణుడు తన స్నేహితుఁడు వీణాకర్ణుఁడను సన్యాసితో మాటలాడుచుండ మాటిమాటికి మీఁదివంక చూచి తన గిలుకకఱ్ఱతో నేలమీఁద గొట్టి నన్ను వెఱపించుచు వచ్చెను. అప్పుడు వీణాకర్ణుఁడు "చూడాకర్ణుఁడా! యేమది మీదు చూచి నేల కఱ్ఱతోఁ దట్టుచున్నాద వని యడుగఁగాఁ జూడాకరుఁ డిట్లనియె: "ఒక ఎలుక ప్రతిదినము చిలుక కొయ్య మీది పాత్రమునందున్న యన్నము భక్షించి పోవుచున్నది. నాకు దీని యుపద్రవము పెద్దదిగా నున్నది" యని చెప్పిన ఆమాటలు వీణాకర్ణుఁడు విని "యెక్కడి యెలుక? యెక్కడి చిలుకకొయ్య? యల్ప జంతువు కింత పొడవున కెగురు బల మెక్కడినుండి వచ్చెను? : దీని కేమయినను నిమిత్తము లేకమానదు. ఈ మూషికమునకింత బలిమియు నిక్కడి సదావాసమును, నిమిత్తము లేక సంభవింపవు".

ప్రశ్నలు. **4×2=8.**

అ) పరివాజకుడు అనగా అర్థం ఏమిటి?
ఆ) చూడ కర్ణుడు ఎక్కడ నివసిస్తున్నాడు ?
ఇ) చూడ కర్ణునికి దేనితో ఉపద్రవం ఉంది?

CS CamScanner

ఈ) పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

3. రామాయణం నుండి ఇచ్చిన కింది సంఘటనలు ఏఏకాండలకు చెందిన రాయండి. 8మా

అ) శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకుంది.

ఆ) మిధిలా నగర సమీపానికి చేరుకున్నారు విశ్వామిత్ర రామ లక్ష్మణులు.

ఇ) శ్రీరాముని ఎడబాటును తట్టుకోలేక దశరథుడు ప్రాణాలను విడిచాడు

ఈ) సీతారామ లక్ష్మణులకు మహర్షులు సాదర స్వాగతం పలికారు.

4. కింది కరపత్రాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 8మా

**దీనబంధువులారా ! ఆదుకోండి !**

సమాజంలో ఎందరో అనాథలైన పిల్లలు ఉన్నారు. వారంతా దిక్కులేక జీవిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రేమకు దూరమై ఉన్నారు. ఆకలి, దప్పికలతో కూడు, గుడ్డ లేక జీవిస్తున్నారు. వారందరిని ఆదుకోవాల్సిన ధర్మం మనపై ఉంది.

సొంతలాభం కొంత మానుకొని అనాథలను చేరదీయండి. వారి బాల్యాల్లో చిగురాశలను నింపండి. విద్యాబుద్ధులను నేర్పించండి. అనాథ శరణాలయాలను స్థాపించండి. అనాథల్లో దైవాన్ని దర్శించండి. ఆచరించండి. చక్కగా తీర్చిదిద్దండి. మానవత్వాన్ని చాటండి.

ఇట్లు
అనాధ బాలల సేవాసమితి,
అమరావతి.

ప్రశ్నలు

అ) దిక్కులేక జీవిస్తున్నది ఎవరు ?

ఆ )ఏ ధర్మం మనపై ఉంది ?

ఇ) దైవాన్ని మనం ఎవరిలో చూడాలి ?.

ఈ) ఈ కరపత్రాన్ని రూపొందించినది ఎవరు ?

## విభాగము -II

## II. వ్యక్తీకరణ- సృజనాత్మకత. 36మా.

కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 3×4=12

5. మాతృభావన పాఠ్యభాగ కవి గురించి మీ సొంతమాటల్లో రాయండి?

6. మా ప్రయత్నం పాఠ్యభాగ ప్రక్రియ గురించి రాయండి?

7. మారీచునీ పాత్ర స్వభావం గురించి రాయండి?

క్రింది ప్రశ్నలకు పది వాక్యాలలో సమాధానాలు రాయండి. 3×8=24

8. నైతిక విలువలు అంటే ఏమిటి ?మీరు గమనించిన విలువల్ని పేర్కొనండి?

లేదా

మానవ ప్రస్థానంలో కళ కవిత విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు కదా దీనినెలా సమర్థిస్తావు?

9. రామాయణ ప్రాసస్త్యాన్ని గురించి రాయండి?

లేదా

శ్రీరాముడు వనవాసానికి వెల్లడానికి గల కారణామేమిటి?

10. మాతృభావన పాఠం ఆధారంగా స్త్రీల పట్ల మనం ఎలా ప్రవర్తించాలో మన బాధ్యతలు ఏమిటో తెలిపేలా నినాదాలు మరియు సూక్తులు రాయండి?

లేదా

మీరు చూసిన పల్లెటూరు లోని మనుషుల మధ్య సంబంధాలు అక్కడి ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మీ మిత్రుడికి లేఖ రాయండి?

## విభాగము -III

## III. భాషాంశాలు. 32మా

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 9×2=18.

11. నీ కరుణాకటాక్ష వీక్షణములకై నిరీక్షించుచున్నవారము.(ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి)

12. సురుచిర తారకా కుసుమ శోబినభోంగణ భూమి గాలమ
గురువు లఘువులను గుర్తించి గణ విభజన చేసి ఏ పద్యమో రాయండి)

CamScanner

13. అ) గురువుల వద్ద ఔద్ధత్యము ప్రదర్శించకూడదు. గీత గీసిన పదానికి అర్థం రాయండి.

ఆ)దైవ సాన్నిధ్యంలో కూర్చుంటే ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. గీతగీసిన పదానికి సరైనఅర్థాన్ని గుర్తించండి

ఎ) ప్రక్క. బి) వెనుక. సి) దూరం. డి) సామీప్యం

14.అ) నీవు రాసిన జాబు చేరింది.. గీత గీసిన పదానికి పర్యాయపదాలు రాయండి.

ఆ) పరివ్రాజకుడు చంపగవధి పట్టణంలో నివసిస్తున్నాడు.

(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించి విడిగా రాయండి.)

అ ) సంగడి,చాత్రుడు ఆ) విభూతి, లాతి. ఇ) సన్యాసి నిసి. ఈ) సన్యాసి భిక్షువు.

15.అ) చట్టమును ఎదిరించకూడదు. గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి.

ఆ) మంచి గుణములు కలవారిని అందరూ గౌరవిస్తారు.

( గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించి పేరురాయండి.)

అ) గణం ఆ) గొనం ఇ) గొన. ఈ) గన్నం

16.అ) ఆకాశంలో మిత్రుడు ప్రకాశిస్తున్నాడు (గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.)

ఆ) మా ఎంపిక అనడం కంటే సమాధానం ఏముంటుంది?

(గీత గీసిన పదానికి నానార్థాలను గుర్తించి విడిగా రాయండి)

అ ) అంగీకారం ఒప్పుకోవడం ఆ) అంగీకారం ప్రత్యుత్తరమిచ్చుట.

ఇ) ధైర్యం, స్థైర్యం ఈ) మంచిసెరుంగుట ,తెలుసుకునుట.

17.అ) మన మర్యాదను మనం కాపాడుకోవాలి (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)

ఆ) ఆకాశంలో నాశనము పొందనిది ప్రకాశిస్తుంది

(గీత గీసిన పదానికి వ్యుత్పత్తి పదం గుర్తించి విడిగా రాయండి)

అ ) నక్షత్రము ఆ) చంద్రుడు ఇ) వెలుగు ఈ) సూర్యుడు.

18) మా గురువుగారు చెప్పిన మంచిమాటల వలన నాకు కనువిప్పు కలిగింది.

(ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి రాయండి )

19. నీరుగారిపోవడం ఈ జాతీయాన్ని ఏ సందర్భంలో /అర్థం లోఉపయోగిస్తారో రాయండి

కిందిప్రశ్నలకుసూచించినవిధంగాజవాబులురాయండి. 14×1=14

20) సీత అన్వేషణలో వానరులు అయ్యుదధి ని చేరారు

. గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.

21) కడు+ ఎదుట ఈ సంధి పదాలను కలిపి రాయండి.

22) నీదు రూపము నాలో లేదు అని శివాజీ అన్నాడు.

(గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించి విడిగా రాయండి)

అ) జశ్త్వ సంధి. ఆ) యణాదేశ సంధి ఇ) దుగాగమ సంధి. ఈ) శ్చుత్వ సంధి

23) పల్లె జీవితం ఎంతో మనోహరమైనది. గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం రాయండి.

24) సూర్యచంద్రులు ఎప్పుడూ గతులు తప్పరు.

( గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించి విడిగా రాయండి.)

అ) ప్రథమ తత్పురుష సమాసం. ఆ) ద్వంద్వ సమాసం. ఇ) బహువ్రీహి సమాసం. ఈ) ద్విగు సమాసం.

25) ఇక నాకిక్కడ వసింప దగదు ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనమును గుర్తించి విడిగా రాయండి.

అ) ఇక నాకిక్కడ నివసించడం తగింది కాదు. ఆ) ఇక నేను ఇక్కడ వశింప దగదు

ఇ) ఇక నేను ఇక్కడ ఉండలేను ఈ) ఇక నాకు ఇక్కడ నివసించడం సరైనది కాదు

26) పిల్లలకు ఇష్టమైన ఆహార పదార్థాలు ఉంటాయి. (ఈ వాక్యానికి వ్యతిరేక వాక్యం రాయండి.) 27)
కింది పదాలలో వ్యతిరేక అర్థాన్ని ఇచ్చే క్రియను గుర్తించి రాయండి.

అ) చూడక ఆ) చూసి. ఇ) చూస్తే. ఈ) చూసిన.

28) వర్షాలు కురిసినా పంటలు పండలేదు. ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యము రాయండి

29) మహనీయులు ఎన్నో త్యాగాలను చేశారు. - సరైన కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.

అ) మహనీయుల చేత ఎన్నో త్యాగాలు చేయబడ్డాయి

ఆ) మహనీయుల వలన ఎన్నో త్యాగాలు చేయబడ్డాయి

ఇ) ఎన్నో త్యాగాలను మహనీయులు చేశారు

ఈ) త్యాగాలు మహనీయుల చేత చేయబడ్డాయ

30) అనవసర ఆలోచనల్లో పడిపోవద్దు. ఇది ఏ రకమైన సామాన్య వాక్యము రాయండి.

31)మీరు వెళ్ళవచ్చు.ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించి రాయండి.

అ) నిశ్చయార్థక వాక్యం ఆ) సందేహార్థక వాక్యం. ఇ) ప్రశ్నార్థక వాక్యం ఈ) అనుమత్యర్థక వాక్యం

32) సీత చక్కగా వంట చేయగలదు. ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయం

33) మీరు నిన్న ఎక్కడికి వెళ్లారు?.

ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించి విడిగా రాయండి

అ) నిశ్చయార్థక వాక్యం ఆ) సందేహార్థక వాక్యం. ఇ) ప్రశ్నార్థక వాక్యం ఈ) అనుమత్యర్థక వాక్యం

CS Scanned with CamScanner

CS CamScanner